# GOVERNMENT DEGREE COLLEGE
## URAVAKONDA - 515 812
(Accredited by NAAC with B Grade)
Affiliated to S K. University, Anantapuramu







Rally









**Celebrated World Environment Day 5-6-2022**

NSS Unit-I & II of Govt. Degree College, Uravakonda celebrated World Environment Day 0n 5/6/2022 with the theme of “Only One Earth”. Principal Dr. G Ramakrishna stressed the importance of plantation and advise to avoid plastic usage. Students enacted a short play exposing the effects of deforestation leading to extinct of different living species. Later the staff and student organized a rally carrying plants uttering slogans and creating awareness in residences of college surroundings. At the end of the programme the students took oath to make plantation as their habit.







# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

-ర్యాలీ, మానవహారంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ప్రిన్సిపాల్ డా॥జి. రామకృష్ణ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1,2 ఆధ్వర్యంలో సోమవారం ప్రిన్సిపాల్ నేతృత్వంలో పట్టణంలో అవగాహన ర్యాలీ, అనంతపురం-బళ్లారి 42 నంబర్ జాతీయ రహదారి ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చెట్లు పెంచడంవల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతిఒక్కరూ బాధ్యతగా నడుచుకుంటే తప్ప రాబోవు రోజుల్లో పర్యావరణ సమతుల్యత కొరవడి అనేక సమస్యలు ఎదుర్కొక తప్పదన్నారు. మొక్కలునాటి అవిపెరిగి పెద్దవయ్యేలా చూడటం తోపాటు అభివృద్ధి, ఇతరత్రా కార్యక్రమాలపేరుతో అడవులు అంతరించిపోకుండా కాపాడుకోవాల్సి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.కె.అరుణజ్యోతి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి.వెంకటరాముడు, ఎస్.ఎ.అల్తాఫ్, యు.సీతారామగుప్త, బి.రామాంజినేయులు, ఫిజికల్‌డైరెక్టర్‌ప్రశాంత్ ఇతరఅధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తదితరులు

అనంతపురం వార్త Tue, 07 June 2022 https://epaper.vaartha.com/c/68478231

As a part of Azadika Amrit Mahotsav NSS Units conducted a Rally on 9-8-2022 at SLN Colony, Uravakonda along with Police Department.

As per the instructions of State NSS Cell and NSS Coordinator, SK University, Anantapuramu NSS Unit-II has conducted a rally with NSS Volunteers at SLN Colony along with Circle Inspector Sri B Sekhar Garu. After this rally our volunteers create awareness about Azadika Amrit Mahotsav in ZPP School, SLN Colony.




Azadi ka



## జై జవాన్..జై కిసాన్..మేరా భారత్ మహాన్

**-లక్ష్మీనరసింహా కాలనీలో ఆజాదీగా అమృత్ మహోత్సవ్ ర్యాలీ**



ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కొనసాగిన ర్యాలీను ప్రారంభిస్తున్న సీఐ బి.శేఖర్

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త :** జై జవాన్..జై కిసాన్.. మేరా భారత్ మహాన్ అంటూ విద్యార్థులు నినదించారు. పట్టణంలోని స్థానిక శ్రీ లక్ష్మినరసింహా కాలనీలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ జరుగగా రూరల్ సీఐ బి.శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీను ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములై దేశభక్తిని చాటిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు అల్తాఫ్, వెంకటరాముడు, జైకిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు నాగమల్లి ఓబులేష్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## Gandhi Jayanthi 150 Celebrations conducted a Rally




జాతిపిత మహాత్మాగాంధీ
150వ జయంతి
ఉత్సవాలు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉరవకొండ
"NOT ME - BUT YOU"
National Service Scheme
Govt. Degree College


Samsung Dual Camera
Shot by HARI














GPS Map Camera
Uravakonda, Andhra Pradesh, India
W7M2+V6W, opposite to degree college,
Uravakonda, Andhra Pradesh 515812, India
Lat 14.934171°
Long 77.251145°
05/06/23 11:39 AM GMT +05:30
Google






**The Department of Physical Education and NSS Participated Rally on Say No to Durgs, on 15-09-2022**




GPS Map Camera
India
Google
Anantapuram, Andhra Pradesh, India
Uravakonda Bypass, W7M3+486, Andhra Pradesh 515812, India
Lat 14.933735°
Long 77.252013°
15/09/22 01:11 PM


NATIONAL SERVICE SCHEME
GOVERNMENT DEGREE COLLEGE
URAVAKONDA - 515812
UNIT

**The Department of Physical Education and NSS Participated Rally on Say No to Durgs, on 26-09-2022**






# మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ

-హాజరైన యుపీఎస్, సెబ్ సీఐలు, సివిల్ ఎస్, విద్యార్థులు

ఉరవకొండ, జూన్ 26 ప్రభాతవార్త : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా సోమవారం ఉరవకొండ పట్టణంలో అవగాహన ర్యాలీ జరిగింది. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, మహాత్మా డిగ్రీ కళాశాలల విద్యార్థులతో జరిగిన ర్యాలీలో సెబ్ అధికారులు పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా కొనసాగగా స్థానిక వైఎస్ఆర్ విగ్రహం కూడళిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసలైతే విలువైన జీవితాలు నాశనమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యుపీఎస్, సెబ్ సీఐలు హరినాథ్, మారుతీరావు, సివిల్ ఎస్ఐ వెంకటస్వామి, ఆయా కళాశాలల ఎన్ఎస్ఎస్ అధికారులు అల్తాఫ్, రామాంజినేయులు, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ దృశ్యం










# ఎయిడ్స్ మహమ్మారిని పారదోలుదాం




**మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ**

ఉరవకొండ: ఎయిడ్స్ మహమ్మారిని పారదోలి ఎయిడ్స్ రహిత దేశంగా మారుద్దామని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ పిలుపునిచ్చారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ఎన్నో చైతన్య కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపడుతున్నా ప్రజల్లో చైతన్యం కొరవడిందన్నారు. విద్యార్థులు కూడా గ్రామాల్లో ఎయిడ్స్ మహమ్మారి పట్ల చైతన్యం కలిగించాలన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అసురక్షిత లైంగిక సంబంధాలు ఎయిడ్స్‌కు దారితీస్తాయని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ హరిప్రసాద్, రాజేష్‌లు పాల్గొన్నారు.

సాక్షి Mon, 02 December 2019
https://epaper.sakshi.com/c/46409379

# ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణం అందరి బాధ్యత

## -ఉరవకొండలో కొనసాగిన ర్యాలీలు, ప్రతిజ్ఞ



ర్యాలీ జరిగిన దృశ్యం

**ఉరవకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** ఎయిడ్స్ రహిత సమాజ ం నిర్మాణం అందరి బాధ్యతని పలువురు పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో గురువారం రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపీఎస్ఏసీఎస్) ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలతో రిడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి నుండి క్లాక్ టవర్ వరకు అవగాహన ర్యాలీ , వైఎస్ఆర్ సర్కిల్‌లో మానవ హారం, ప్రతిజ్ఞ కొనసాగాయి. ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలతోపాటు, మహాత్మా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ఆధ్వర్యంలోనూ ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎయిడ్స్ అక్రమ లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, తల్లి నుండి బిడ్డలకు, రోగికి వినియోగించిన సిరెంజీలను ఇతరులకు వాడటం వలన సంక్రమిస్తుందన్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా నిరక్షరాస్యులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులను ప్రేమతో చూసుకోవాలని వారిపట్ల వివక్ష కనబర్చవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి, ఐసీటీసీ సిబ్బంద రవిప్రసాద్, కైలాసం, రిడ్స్ సంస్థ ఒఆర్‌డబ్ల్యూ షకీలా, లింక్ వర్కర్లు, నాగరాజు, దివ్యభారతి, భాగ్య, రేణుక, ఇందు, ఏఎన్ఎంలు అర్చన, మాలాశ్రీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**THE END**